# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 97 | పేజీలు : 08 | మంగళవారం | 14-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.







## ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం

ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌కే అన్ని సీట్లు ఇవ్వాలా? అని ప్రశ్నించిన బండి సంజయ్

రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని విమర్శ



2

## తండ్రికి ఘన నివాళులు

తండ్రి, మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నివాళి

సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ సందేశం పోస్ట్ చేసిన శ్రీధర్ బాబు

ఆఖరి శ్వాస వరకు మంథని ప్రజల కోసమే పనిచేస్తానని ప్రతిజ్ఞ

1999లో ఇదే రోజున నక్సలైట్ల చేతిలో శ్రీపాదరావు హత్యకు గురైన వైనం



2

## రాజకీయం చేయకండి

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి విజ్ఞప్తి

డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ

తాము కూడా దక్షిణాది రాష్ట్రంలోనే ఉన్నామన్న కిషన్ రెడ్డి

ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమని వ్యాఖ్య



2

## స్థానిక నాయకుల మధ్య అవగాహనే

ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు కేవలం స్థానిక నాయకుల మధ్య అవగాహనే: రాంచందర్ రావు

భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదన్న రాంచందర్ రావు

ఖానాపూర్‌లో కాంగ్రెస్ అధికార బలం పనిచేయలేదని ఎద్దేవా

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతోందని వ్యాఖ్య



2

## 46 ఏళ్లైనా అధ్యక్షురాలిగా నియమించలేదు

బీజేపీ ఏర్పడి 46 ఏళ్లైనా మహిళను అధ్యక్షురాలిగా నియమించలేదు: రేవంత్ రెడ్డి

బీజేపీకి మహిళల పట్ల చిత్తశుద్ధి, గౌరవం ఏపాటిదో అర్థమవుతోందన్న ముఖ్యమంత్రి

బీజేపీకి మహిళా అధ్యక్షురాలిని నియమించాక బండి సంజయ్ మాట్లాడాలని వ్యాఖ్య

తెలంగాణను సాధించిన తమ ఎంపీలు నియోజకవర్గాల పునర్విభజనపై పోరాడతారన్న సీఎం



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

బీజేపీ ఏర్పడి 46 సంవత్సరాలైనప్పటికీ ఇప్పటి వరకు అధ్యక్షురాలిగా మహిళను నియమించలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 1980 ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భవించిందని, ఇప్పటి వరకు 15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగిందని అన్నారు. కానీ ఒక్కసారి కూడా మహిళకు అధ్యక్ష పదవి అప్పగించలేదని విమర్శించారు. దీనిని బట్టి బీజేపీకి మహిళల పట్ల ఉన్న గౌరవం, చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా అని ప్రశ్నించారు. ముందు బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించిన తర్వాత బండి సంజయ్ మహిళలకు న్యాయం చేయడం గురించి మాట్లాడాలని సూచించారు. బండి సంజయ్ వ్యాఖ్యలు దక్షిణాది రాష్ట్రాలలోని ఎస్సీ, ఎస్టీ, మహిళలకు వ్యతిరేకమని విమర్శించారు.తమ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తెలంగాణను సాధించారని, ఇప్పుడు నియోజకర్గాల పునర్విభజనపై కూడా పోరాడతారని తెలిపారు.

2

## ఇక తరిమికొట్టే సమయం వచ్చింది

ఇక చొరబాటుదారులను తరిమికొట్టే సమయం వచ్చింది: అమిత్ షా

బెంగాల్లో ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబిస్తారన్న అమిత్ షా

మమతా బెనర్జీని గద్దె దించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని వ్యాఖ్య

తృణమూల్ గూండాలు అరాచకాలు సృష్టిస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరిక



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

దేశంలో నక్సలిజాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా అణిచివేసిందని, ఇప్పుడు చొరబాటుదారులను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని కేంద్రమంత్రి

## ఓటు కోసం బయోమెట్రిక్ విధానం


కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని పిటిషన్

ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకారం

ప్రస్తుత ఎన్నికలకు అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టీకరణ

రానున్న కాలంలో జరిగే ఎన్నికల కోసం పరిశీలించాల్సి ఉందన్న సుప్రీంకోర్టు



2

## మంగ్లీ VS అడ్వకేట్ సుబ్బారావు

2

పంజాగుట్ట పోలీసుల కీలక వివరణ

ఫైనాన్స్ స్కామ్ కు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్న సీపీ

అడ్వకేట్ సుబ్బారావు మద్యం సేవించి వచ్చారని వెల్లడి

టెస్ట్ చేస్తున్న సమయంలో హంగామా సృష్టించారన్న సీపీ

## మహిళా రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దు: ఎంపీ డీకే అరుణ

2



2

అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

# రాజకీయం చేయకండి

మొదటి పేజీరువాయి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయవద్దని ఆయన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని కోరారు. డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. మేం కూడా దక్షిణాది రాష్ట్రంలోనే ఉన్నామని వ్యాఖ్యానించారు. ఇక్కడి రాష్ట్రాలకు తాము ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరుగుతుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ ప్రక్రియను ఎవరు కూడా రాజకీయం చేయవద్దని కోరారు. దక్షిణాది నుంచి ప్రస్తుతం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రమంత్రులు అయ్యారని, డీలిమిటేషన్ జరిగితే చప్రాసీ పదవి కూడా రాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, ఈ వ్యాఖ్యలపై మీరేం సమాధానం చెబుతారని కిషన్ రెడ్డిని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దానికి కిషన్ రెడ్డి స్పందిస్తూ, రేవంత్ రెడ్డి వారానికి ఒకసారి ఢిల్లీకి వెళుతున్నారని, ఎందుకు అలా వెళుతున్నారో ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి కావాలన్నా ఆయన ఢిల్లీకి డబ్బులు మోసుకెళుతున్నారని ఆరోపించారు. కానీ బీజేపీలో అలా ఉండదని అన్నారు. అందుకే ఆయన చప్రాసీ వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

# ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం

మొదటి పేజీరువాయి

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి వాదనను రాజ్యాంగ విరుద్ధమని కొట్టిపారేశారు. "అత్యధిక ఆదాయం ఇచ్చే ప్రాంతాలకే ఎక్కువ సీట్లు ఇవ్వాలన్నది రేవంత్ రెడ్డి వాదన. అదే నిజమైతే హైదరాబాద్‌కే అన్ని సీట్లూ ఇవ్వాలా? వెనుకబడిన పాలమూరు, ఆదిలాబాద్ వంటి జిల్లాల పరిస్థితి ఏమిటి?" అని సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు నిధులు పంపి, ఇప్పుడు డబ్బు చుట్టూనే సిద్ధాంతాలు అల్లుతున్నారా? అని ఎద్దేవా చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని విమర్శించారు. అంబేద్కర్ జయంతికి ముందే ఆయన ఆశయాలను కించపరిచేలా ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరమని, అంబేద్కర్ బతికుంటే కాంగ్రెస్‌ను దేశం నుంచి బహిష్కరించేవారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శించారు. గత 50 ఏళ్లలో 33 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన ఆయన, గతంలో పార్లమెంట్‌లో బిల్లు కాపీలు చించివేసిన ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడంపై నిలదీశారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీ నిర్ణయించారని, ఇది అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ విభజన రాజకీయాలకు నిదర్శనమని, ఇప్పటికైనా రాజ్యాంగ విలువలపై గౌరవంతో మాట్లాడాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# తండ్రికి ఘన నివాళులు

మొదటి పేజీరువాయి

తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత డి. శ్రీపాదరావు వర్ధంతి (ఏప్రిల్ 13) సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఫొటోలను పంచుకుని, తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తండ్రి నేర్పిన విలువలనే మార్గదర్శకాలుగా ప్రజాసేవలో ముందుకు సాగుతానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తన సందేశాన్ని పంచుకున్నారు. "నాన్నా... మీరు నేర్పిన సంస్కారం, అందించిన విలువలు, చూపిన బాట... ప్రజా సేవలో నన్ను నిత్యం ముందుకు నడిపించే వెలుగు దివ్వెలు. మీ అడుగుజాడలే నా ధైర్యం.. మీ ఆశీస్సులే నా బలం. మీ వారసత్వాన్ని గుండెల్లో మోస్తూ... మీ ఆశయాలే మార్గదర్శకంగా... మీ బిడ్డగా నా ఆఖరి శ్వాస వరకు 'మంథని' ప్రజల కోసమే పని చేస్తా. మీ స్ఫూర్తితో మొదలైన నా ఈ సేవా యజ్ఞం ఆగదు.. ప్రజల పట్ల నాకున్న ఈ సంకల్పం సడలదు. మీ అడుగుజాడల్లో నా ఈ ప్రయాణం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది" అని పేర్కొన్నారు. కాగా, శ్రీపాదరావు 1999 ఏప్రిల్ 13న కరీంనగర్ జిల్లాలో నక్సలైట్ల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ఆయన మరణానంతరం శ్రీధర్ బాబు రాజకీయాల్లోకి ప్రవేశించి, మంథని నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# ఇక తరిమికొట్టే సమయం వచ్చింది

మొదటి పేజీరువాయి

అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ ప్రాంతంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని అన్నారు. మమతా బెనర్జీని గద్దె దించాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. రాబోయే ప్రభుత్వం బీజేపీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ రోజు తృణమూల్ కాంగ్రెస్ గూండాలు అరాచకాలకు స్వస్తి చెప్పి ఇళ్లలోనే ఉండిపోవాలని లేదంటే తమ ప్రభుత్వం వచ్చాక వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బెంగాల్ సహా అన్ని రాష్ట్రాల్లో ఉన్న చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని అమిత్ షా అన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వం గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతిచ్చారని, కానీ నాటి కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, చొరబాట్లపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పైగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ధ్వజమెత్తారు. పహల్గామ్ ఉగ్రదాడికి మోదీ ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుందని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని అన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు ఒంటరిగా తిరగాల్సిన అవసరం ఏమొచ్చిందని గతంలో మమతా బెనర్జీ అన్నారని, అలాంటి మాటలు ఆమె పదవికి సిగ్గుచేటు అన్నారు. ఆర్జీకర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్ధరాత్రి కూడా మహిళలు ధైర్యంగా తిరిగే వాతావరణాన్ని తాము బెంగాల్‌లో సృష్టిస్తామని అమిత్ షా తెలిపారు.

# ఓటు కోసం బయోమెట్రిక్ విధానం

మొదటి పేజీరువాయి

భారతదేశ ఓటింగ్ ప్రక్రియలో ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ అమలు చేసేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఈరోజు అంగీకరించింది. ఇప్పటికే కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు పూర్తయ్యాయి. తమిళనాడులో ఏప్రిల్ 23న... పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు విడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికలకు ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. రానున్న కాలంలో జరగబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు బయోమెట్రిక్ విధానం అమలు చేయడాన్ని పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ అంశంపై స్పందించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# బీజేపీ ఏర్పడి 46 ఏళ్లైనా మహిళను అధ్యక్షురాలిగా నియమించలేదు: రేవంత్ రెడ్డి

మొదటి పేజీరువాయి

నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను ఏకం చేస్తామని అన్నారు. పార్లమెంటులో బిల్లును ఎలా ఆమోదిస్తారో చూస్తామని సవాల్ చేశారు. 60 ఏళ్లలో మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని అన్నారు. కానీ బీజేపీ మహిళా అధ్యక్షురాలిని కాదు కదా, జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ పదవి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మహిళలను చిన్నచూపు చూడటమే బీజేపీ లక్షణమని, వారు మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని, ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్‌దే అన్నారు. యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు మోదీ ఇంటి ముందు బంట్రోతులుగా నిలబడుతారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ వంటి చిన్న రాష్ట్రాలకు లేఖ రాస్తానని వెల్లడించారు.

# మహిళా రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దు : ఎంపీ డీకే అరుణ

మొదటి పేజీరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 13: మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్.. పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిథ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతు అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపీ తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు. అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని, ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నానని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్‌కే వదిలేస్తున్నాని కిషన్‌రెడ్డి అన్నారు.

# అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

మొదటి పేజీరువాయి

ఖమ్మం, ఏప్రిల్ 13: సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా రేవంత్ సర్కారు మరో ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# మంగ్లీ వర్సెస్ అడ్వకేట్ సుబ్బారావు

మొదటి పేజీరువాయి



సింగర్ మంగ్లీ, అడ్వకేట్ సుబ్బారావు మధ్య కొనసాగుతున్న వివాదం పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్కంఠకు దారితీస్తోంది. ఈ కేసులో వస్తున్న వివిధ రకాల ఆరోపణలపై పంజాగుట్ట సీఐ రామకృష్ణ మీడియాకు పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ వివాదం వెనుక ఒక పెద్ద ఫైనాన్స్ స్కామ్ ఉందనే వార్తలపై సీఐ స్పందిస్తూ... ఇప్పటివరకు తమకు ఆ స్కామ్‌కు సంబంధించి ఎలాంటి అధికారిక ఫిర్యాదులు అందలేదని స్పష్టం చేశారు. బాధితులుగా చెప్పుకుంటున్న వారు కూడా ఈ స్టేషన్ పరిధిలోకి రారని తెలిపారు. కొంతమంది బాధితులతో కలిసి సుబ్బారావు స్టేషన్‌కు వచ్చిన సమయంలో, ఆయన మద్యం సేవించి ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. తక్షణమే నిర్వహించిన బ్రీత్ అనలైజర్ టెస్టులో 27 ఎంజీ ఆల్కహాల్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. టెస్ట్ చేస్తున్న సమయంలో సుబ్బారావు మీడియా సాక్షిగా హంగామా సృష్టించారని, పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించారని పేర్కొన్నారు. ప్రస్తుతానికి రెండు వర్గాల ఫిర్యాదులను నిశితంగా పరిశీలిస్తున్నామని, చట్టప్రకారం నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగిస్తామని పంజాగుట్ట సీఐ తెలిపారు

# స్థానిక నాయకుల మధ్య అవగాహనే

మొదటి పేజీరువాయి

తెలంగాణలో పొత్తుల అంశంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక ప్రకటన చేశారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించిన నేపథ్యంలో నిర్మల్‌లో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని, ఒంటరిగానే పోరాడుతుందని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు కేవలం స్థానిక నాయకుల మధ్య కుదిరిన అవగాహన మాత్రమేనని, పార్టీ పరంగా ఎలాంటి అధికారిక పొత్తు లేదని ఆయన వివరణ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసు బలంతో, గుండాయిజంతో భయభ్రాంతులకు గురిచేసినప్పటికీ, ప్రజలు బీజేపీకే పట్టం కట్టారని ఆయన కొనియాడారు. ఖానాపూర్‌లో కాంగ్రెస్ అధికార బలం పనిచేయలేదని ఎద్దేవా చేశారు. తలసరి ఆదాయం ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. ఈ ప్రతిపాదన పేదలను, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయడమేనని విమర్శించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మహిళల హక్కులను పట్టించుకోలేదని మండిపడ్డారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని, వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతోందని, రానున్న రోజుల్లో సొంత బలంతోనే అధికారం చేపడతామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశ రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి ! క్యాన్సర్ మహమ్మారి నుంచి తప్పించుకోండి !!

## ఎల్ టి,ఫార్మసిస్ట్ సమీక్షా సమావేశంలో డాక్టర్ తుకారం రాథోడ్ డి ఎం హెచ్ ఓ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
జిల్లా ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, ఎల్ టి ఫార్మసీ ఆఫీసర్, నెలవారి సమీక్ష సమావేశంలో భాగంగా ఆలోచన మీటింగ్ హాల్ నందు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మన జీవితంలో భాగమైపోయిందని దాని వలన అనేక అనర్ధాలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ముఖ్యంగా అనేకమంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలియజేశారు. ఆరపదార్ధాలు త్రాగునీరు వంటి వాటికి ప్లాస్టిక్ వాడకాన్ని ఉపయోగించకూడదని, మన నిత్య జీవితంలో ప్లాస్టిక్ ని దూరం పెట్టాలని, బయట ఆహార పదార్థాలను తినకూడదని , నూనెలు రీసైక్లింగ్ చేసి వాడుతున్నందువలన క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ప్రతిరోజు 5 లీటర్ల నీరు త్రాగాలని అలాగే శారీరక శ్రమ ఎక్సర్సైజులు నడక యోగా చేయాలని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన జిల్లా ఏజెన్సీ జిల్లా అయినందువలన మన దగ్గరికి వచ్చే పేద రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని వారికి అవసరమైన మందులు ఇవ్వాలని రక్తపరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు ఉద్యోగులు అందరూ సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు డ్యూటీలో ఉండాలని విధులలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించనని తెలియజేశారు , క్యాన్సర్ నివారణకు వేసే హెచ్ పి వి వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అర్హులైన యుక్త వయసు బాలికలకు అందరకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించేలాగా ప్రోత్సహించాలని తెలియజేశారు. భద్రాద్రి జిల్లా లో ఆరోగ్య సూచికలలో ముందు ఉంచాలని అందుకు మీరందరూ బాధ్యతగా పనిచేయాలని ఆరోగ్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే ప్రజలతో సత్ప్రవర్తనతో అభిమానంగా పలకరించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించని, జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, బస్తీ దవాఖానలు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందీర్ లలో ఆకస్మికతని తనికి చేస్తానని సిబ్బంది ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సమయపాలన పాటించకపోయినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు పాముకాటు , కుక్కకాటు మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ఎండాకాలం దృశ్య వడ దెబ్బ తగలకుండా ప్రజలకు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలనితెలియజేశారు. సికిల్ సెల్, తల సేమియా, హచ్ ఐ వి, వ్యాధిల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. టీ బి అనుమానిత వ్యక్తుల నుండి స్పుటం శాంపిల్ సేకరించాలని , బి పీ సుగర్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ఐ హెచ్ ఐ పీ పోర్టల్ లో ప్రగతి నివేదికలు ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి కల్యాణ్ కొత్తగూడెం, రాందాస్ మలేరియా సొమ్లా, రాంప్రసాద్ కుమార స్వామి ఎల్టీలు ఫార్మసీ ఆఫీసర్స్ పాల్గొన్నారు



# గురుకుల విద్యార్థినిలు ప్రభంజనం



## రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల (టీఎస్ ఆర్ జె సి) విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో వందకి వంద శాతం.. ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసి విభాగం నుండి ఎ.సంజన 1000 కి గాను 992 మార్కులు సాధించగా, బైపిసి విభాగం నుండి పి.రమ్యా 1000 కి గాను 992 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం నుండి ఎంపిసి విభాగంలో సవీరా 470 గాను 467 మార్కులు సాధించగా బైపీసీ విభాగం నుండి డి. రమ్యశ్రీ 440 కి గాను 435 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు. ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరంలో 80 మంది విద్యార్థినులు గాను 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94 శాతం సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 46 మంది విద్యార్థినిలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి లో 400 మార్కులకు పైగా 19 మంది విద్యార్థునిలు మార్కులు సాధించగా, బైపిసి లో 400 మార్కులకు పైగా 25 మంది విద్యార్థినిలు మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 900 కి పైగా ఆరుగురు, బైపీసీలో 900 కి పైగా 14 మంది విద్యార్థినిలు మార్కులు సాధించి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న స్థానిక ప్రిన్సిపల్ శ్రీమతి జి.హరిత తో కలిసి విద్యార్థినులను అభినందించి, వారికి శాలువాలతో సత్కారం చేసి, మిఠాయిలు తినిపించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ను శాలువాతో కళాశాల బృందం, సర్పంచ్, ఉపసర్పంచ్ సన్మానించారు. ఇంతటి ప్రతిభగల విద్యార్థుల తల్లిదండ్రులను సైతం సత్కరించారు. విద్యార్థునీలకు అన్ని రకాలుగా మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆ ప్రజా ప్రతినిధులు తెలిపారు, వారిని సైతం కళాశాల బృందం శాలువాలతో సత్కరించారు.

# రోడ్డు భద్రతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన : జిల్లా కలెక్టర్ అంకిత్

## ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశు ద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ-అడిక్షన్ కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని అన్నారు . ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా, సమీప ఆసుపత్రులకు కనెక్టివిటీ ఎలా ఉందనే అంశాలను కూడా ఈ గ్రామసభల ద్వారా సమీక్షిస్తున్నామని వివరించారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు. కొన్ని జిల్లాలో అమలు చేస్తున్న "నో హెల్మెట్ - నో ఎంట్రీ వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తాసిల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి రవాణా, పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పోషణ్ పక్షం విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, సంగారెడ్డి ప్రతినిధి:** 8వ పోషణ్ పక్షం పురస్కరించుకుని సోమవారం జిల్లా స్థాయిలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె లలిత కుమారి మాట్లాడుతూ, ఈ ఏడాది పోషణ్ పక్షం - 2026 "జీవితంలోని తొలి ఆరు సంవత్సరాల్లో పిల్లల మెదడు వికాసాన్ని ప్రోత్సహించడం" అనే థీమ్తో నిర్వహించబడుతుందని తెలిపారు. తల్లి-శిశు పోషణ, 0-3 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి, 3-6 సంవత్సరాల పిల్లలకు ఆట ఆధారిత విద్య, స్క్రీన్ టైమ్ తగ్గింపులో తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర, అంగన్వాడీ కేంద్రాల బలోపేతం వంటి ఐదు ముఖ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పోషణ్ పక్షం కార్యక్రమాలు ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం పోషణ్ పక్షానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఉమహారతి, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ సీఈఓ, డీపీఓ, డీఆర్డీఏ పీడీతో పాటు ఆరోగ్య శాఖ మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి భద్రత : ఎస్ఐ మేడ ప్రసాద్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మండలంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బూర్గంపహాడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ అన్నారు. అరైవ్ అంటే ఇంట్లో నుంచి ఎలా వెళ్లామో... అలైవ్ అంటే అదేవిధంగా సురక్షితంగా ఇంటికి రావడం అని వివరించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేటి నుండి అనగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని అన్నారు, కావున ప్రజలకు అవగాహన లోపం కారణమే దీనికి నిదర్శనం అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించడం అవసరం అని, గ్రామంలో ప్రమాదాలకు నిలయంగా ఉన్న ప్రదేశాల్లో గుంతలను తాత్కాలికంగా పూడ్చి,మూలమలుపుల వద్ద పెరిగే చెట్లను వాటి పొదలను గ్రామ పంచాయతీ తరపు తొలగించాలని స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, ట్రైని ఎస్ఐ దేవ్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య, పంచాయతీ ఈఓ బర్ల ప్రభాకర్ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు అదేవిధంగా గ్రామ పెద్దలు అడ్వకేట్ భజన సతీష్ కుమార్,యువ నాయకులు భజన ప్రసాద్ కుమార్, తో పాటు పలువురు నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ యువత, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణం విలువైనది కుటుంబానికి మీరు అవసరం : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, బీర్ల శంకర్ గ్రామంలో ఉన్న ప్రతి వాహనదారుడికి ఉచితంగా హెల్మెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తర్వాత వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై అవగహన కార్యక్రమంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని, ముఖ్యంగా నిర్లక్ష్యం, అధిక వేగం, హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. "ప్రాణం విలువైనది... కుటుంబానికి మీరు అవసరం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు. యువత ముఖ్యంగా వేగానికి లోనుకాకుండా బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం చాలా అవసరమని చెప్పారు. అలాగే, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని పిలుపునిచ్చారు.



## ఐటీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ రిలే నిరహార దీక్షకు ఏనుగుల రాకేష్ రెడ్డి, పురుషోత్తం యాదవ్ సంపూర్ణ మద్దతు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ఐటీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షకు మద్దతు గా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి బి ఆర్ ఎస్ స్టేట్ యూత్ నాయకులు పురుషోత్తం యాదవ్ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలి అని 19 రోజుల నుండి ఎండలో కార్మికులు దీక్ష చేస్తుంటే యాజమాన్యం వారు స్పందించక పోవటం సరైన పద్ధతి కాదు అని వీలైనంత త్వరగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల గురించి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ తో చర్చలు జరిపించాలి, లేని పక్షాన కాంట్రాక్ట్ కార్మికుల తరుపున టిఆర్ఎస్ పార్టీ కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి సమ్మెకు వెళ్లడానికి వెనకడమని తెలియచేశారు. అనంతరం ఈ రోజు దీక్ష లో పాల్గొన్న కార్మికులకు నిమ్మ రసం ఇచ్చి ఈ రోజుకు దీక్ష ను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఆకినీ సర్వేశ్వర రావు, జేఏసీ సభ్యులు మర్రి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, బిఆర్ఎస్ పార్టీ సారపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు, బి ఆర్ టి యు నాయకులు కోమటిరెడ్డి రాజశేఖరరెడ్డి, గోపాల్, సాయి టిఆర్ఎస్ మండల నాయకులు, ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్ స్పష్టం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, సంగారెడ్డి ప్రతినిధి:**
జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన మొత్తం 63 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నమ్మకంతో ప్రజావాణి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారని, వాటి పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని, సంక్షేమం, రెవెన్యూ, వ్యవసాయం, గృహనిర్మాణం, మార్కెటింగ్, ఉపాధి తదితర శాఖలకు సంబంధించిన వినతులను అధికారులు ప్రత్యేక దృష్టితో తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం అసలు సహించబోమని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కు వినతిపత్రం అందజేసిన పద్మశాలి సంఘం నాయకులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ విషయానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందిస్తూ అతి త్వరలోనే పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని, హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆడెపు రాజు, బిర్రు బాలకిషన్, సంఘ కోశాధికారి చించు నారాయణ, సహాయ కార్యదర్శులు, బల్ల కృష్ణ, వార్డు సభ్యులు ఆడేపు గణేష్, సంఘ డైరెక్టర్ స్వర్గం బాలకిషన్, పిసికే వెంకటేశం, సంగేమ్ గోపి, ఆడేపు ఉపేందర్, బొడ్డు స్వామి, తదితర పద్మశాలి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు : ఎస్.పి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
పోలీసుల ఆధ్వర్యంలో ఎం సి బి టి ఐటిఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరివె- ఆలివ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్రివే- ఆలివ్-2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన అరివే ఆలివ్ క్యాంపెయిన్ 2026లో భాగంగా సోమవారం నాడు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 300 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత,ఆర్టీఓ వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ నూకల సరిత,మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్,మొహమ్మద్ అలీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సైలు నాగరాజు జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు



కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.

## వేతన ఒప్పందం జాప్యం పై జే.సి.ఎల్ వరంగల్ కి ఐ.ఎన్.టి.యు.సి మిత్రపక్షాల వినతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న 14వ వేతన ఒప్పందం జాప్యం పై ఐఎన్టీయూసీ మిత్రపక్షల ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ (జే సి ఎల్) కార్యాలయంలో సూపరడెంట్ గౌతమి కి వినతి పత్రాన్ని అందజేసి పరిశ్రమలో పరిస్థితి ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి వివరిస్తూ మా పరిశ్రమలో కార్మికుల విషయంలో గుర్తింపు సంఘం యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి- కార్మికుల హక్కులకు భంగం పై మీ తక్షణ జోక్యం అవసరమని ప్రస్తుతం మా పరిశ్రమలో యాజమాన్యం, గుర్తింపు సంఘంతో గత 6 నెలల నుండి 14 వ వేతన ఒప్పంద చర్చలు సాగిస్తున్నారు. మా పరిశ్రమలో సాలీనా ఉత్పత్తి 70 వేల టన్నుల నుంచి 8 లక్షల టన్నులకు పెరిగినా, కార్మికుల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగుపడ లేదనిగత 13వ ప్రస్తుత 14వ వేతన ఒప్పందం ప్రస్తుత గుర్తింపు సంఘం చేస్తున్నప్పటికీ, కార్మికులకు హామీలు ఇచ్చిన మాదిరిగా వేతనాలు పెంచక పోవడం గుర్తింపు సంఘం యొక్క వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. ప్రస్తుత వేతన ఒప్పందంలో ప్రతి కార్మికునికి నెలకు 22000/- పెంపు సాధిస్తామని, 100% అన్ లిమిటెడ్ మెడికల్ సౌకర్యం కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ 12 లక్షలు సాధిస్తామని, పరిశ్రమ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, గిఫ్ట్ 10 గ్రాముల గోల్డ్ కాయిన్ సాధిస్తామని, శ్రీరామనవమికి పెయిడ్ హాలిడే సాధిస్తామని, మ్యాన్ పవర్ తగ్గించకుండా, అలాగే రిక్రూట్మెంట్ విధానం ఇ ఎస్ పి ?బదిలీ-ఎంప్లాయ్ అయ్యే విధంగా అగ్రిమెంట్ చేస్తామని, విడిఏ పాయింటు కు రూ. లు 6/- చొప్పున పెంపు చేస్తామని చెప్పి,



కార్మికులచే ఓట్లు వేయించుకుని గెలిచి, ఇచ్చిన హామీలను మరచి 6 నెలల గడిచినప్పటికీ వేతన ఒప్పందం పూర్తి కాలేదని ఇప్పుడు యాజమాన్యం ఒప్పుకోవడం లేదని, నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికుల తప్పుదోవ పట్టిస్తున్నారు.ఇంత జరుగుతున్నా యాజమాన్యం కళ్ళు మూసుకుని కూర్చోవడమే కాకుండా, వీరికి వత్తాసు పలుకుతూ 18 నెలల క్రితం టి ఎన్ టి యు సి నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ మరియు కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట ముంచుతోంది. మన కాంట్రాక్ట్ సోదరులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చి యుద్ధానికి సిద్ధమయ్యారు. రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు అని ఆన్నారు. ఏ క్షణం లో నైనా సమ్మెలోకి వెళ్ళే అవకాశం ఉంది కాబట్టి పై సమస్యలు అత్యంత ప్రాధాన్యత గా భావించి మీ తక్షణ జోక్యం చేసుకుని ఉత్పత్తికి, పారిశ్రామిక శాంతికి భంగం కలగకుండా చర్యలు చేపడతారని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మిత్రపక్షాల నాయకులు వినోద్. సలీం.పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. సాయిరాం. కూచిపూడి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో సమ్మర్ క్రీడా శిబిరాలు ఎక్కడ?

### అధికారులపై బొడ్డుపలి ఉపేంద్రం ప్రశ్న

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లాలో ప్రతి ఏడాది నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలపై ఈసారి నెలకొన్న అనిశ్చితిపై మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమ్మర్ క్యాంపులపై స్పష్టత ఇవ్వాలని అధికారులను, పాలకవర్గాలను ఆయన కోరారు. క్రీడల అభివృద్ధికి, గ్రామీణ యువతలో ప్రతిభను వెలికితీయడానికి సమ్మర్ క్యాంపులు ఎంతో కీలకమని ఉపేంద్రం తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర క్రీడాశాఖ మార్గదర్శకాల ప్రకారం మే 1 నుంచి 30 వరకు వివిధ క్రీడాంశాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని ఆయన గుర్తుచేశారు. ఈ శిబిరాల ద్వారా వందలాది మంది చిన్నారులు శిక్షణ పొందుతూ తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటారని పేర్కొన్నారు. అయితే 2026 సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు జిల్లా క్రీడాశాఖ, మున్సిపల్ శాఖల నుంచి ఎలాంటి నోటిఫికేషన్ విడుదల కాలేదని, దీంతో క్యాంపులు ఉంటాయా లేదా అన్న సందేహం నెలకొన్నదని ఉపేంద్రం అన్నారు. ఇప్పటికే ఇంటర్, పదోతరగతి పరీక్షలు పూర్తవగా, 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల విద్యాసంవత్సరం కూడా ఈనెల 24తో ముగియనున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో శిక్షణ పొందేలా సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఇక పక్క జిల్లాల్లో ఇప్పటికే సమ్మర్ క్యాంపుల నిర్వహణపై సమావేశాలు జరుగుతున్నప్పటికీ, మహబూబాబాద్ జిల్లాలో మాత్రం ఎలాంటి చర్యలు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని ఉపేంద్రం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు కూడా వినియోగం లేక నిరుపయోగంగా మారుతున్నాయని చెప్పారు. మరో వారం రోజుల్లో పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, ఆలస్యం చేయకుండా సమ్మర్ క్యాంపులను ప్రారంభించాలని ఆయన



డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం - ఐక్యతకు మార్గం: డాక్టర్ వివేక్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
క్రీడలు మనిషి జీవితంలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించే ముఖ్యమైన సాధనమని డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన “మానుకోట సూపర్ లీగ్” క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేయడం ద్వారా పోటీలకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్వయంగా బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో క్రీడలు ప్రతి ఒక్కరికీ మానసిక ఉపశమనాన్ని అందిస్తాయని తెలిపారు. ప్రతి వ్యక్తి తమ రోజువారీ జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని సూచించారు. మైదానంలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా క్రీడాకారులు చూపించే ఐక్యత సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి లీగ్ పోటీలు వారికి మంచి వేదికగా మారి జాతీయ



స్థాయికి ఎదగడానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.యువతను క్రీడల వైపు దారి చూపుతూ ఈ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహక కమిటీని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, పదమూడవ వార్డు కౌన్సిలర్ కాటా భాస్కర్, మల్లం వంశీ కృష్ణ, రాష్ట్ర క్రీడా నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్, జవహర్, దేవేందర్, శివ వర్మ, సంతోష్ తదితరులు, స్థానిక క్రీడాకారులు, నిర్వాహకులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# జోగ్యతండాలో పోలీసుల చైతన్య సదస్సు యువతకు మార్గదర్శనం, రోడ్డు భద్రతపై కఠిన నిర్ణయాలు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ మండలం జోగ్యతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ డాక్టర్ చందవత్ రమేష్ నాయక్ అధ్వర్యంలో తండా వాసులకు అవగాహన కల్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో డోర్నకల్ పోలీస్ సిబ్బంది ఈ చైతన్య సదస్సును సోమవారం చేపట్టారు.ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సబ్ ఇన్స్పెక్టర్లు వంశీధర్, ఖాదర్ బాషా తదితర పోలీసులు హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సీఐ మాట్లాడుతూ గ్రామంలో మద్యం సేవించి వాహనాలు నడపడం, గుడుంబా తయారీ, గుట్కా, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు లోనవకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గ్రామంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కఠిన నియమాలు అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా గ్రామంలోకి ప్రవేశానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. నిబంధనల అమలును కచ్చితంగా పర్యవేక్షించేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంతి, ఉప సర్పంచ్ సూర్య, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామ యువత, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములకలపల్లిలో రోడ్డు భద్రతకు కొత్త అడుగు - కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించేందుకు డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ డిఎస్ కళావతి జగదీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రతపై దృష్టి సారిస్తూ కమిటీ సభ్యులుగా బొజ్జ పాండ్రయ్య, నంజల సురేందర్, జిక్కుల రాంబాబు, రిటైర్డ్ హెచ్ఎం హరిచంద్రయ్యలను ఎన్నుకున్నారు. కమిటీ గ్రామంలో రోడ్డు భద్రత చర్యలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రావుల మౌనిక రామకృష్ణ, వార్డు సభ్యులు తేజావత్ లచ్చా, గూగులోతు ఉపేందర్, తోట వీరయ్య, ఇట్టి మల్ల బిక్షం, ఇంజం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పోలీసులు మరియు గ్రామ పెద్దలు డిఎస్ బిక్న నాయక్, భూక్యా బాపుచంద్, డి.ఎస్ లక్ష్మణ్, శోభన్ బాబు, భూక్యా సుధర్ సింగ్, బండ్ల వెంకన్నలు హాజరయ్యారు.గ్రామంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారం ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# యాదాద్రి జిల్లాలో ఎక్కడ అక్రమ మైనింగ్ నిర్వహించిన వెంటనే అధికారులు అరికట్టాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లురు గ్రామంలోని 322 సర్వే నెంబర్ లో ఉన్న క్రషర్ కు తమకు సంబంధం ఉంది అని వస్తున్న ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కడ అక్రమ మైనింగ్ నిర్వహించిన వెంటనే అధికారులు అరికట్టాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా మైనింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రాజపేట తదితర మండలాలల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నట్టుగా ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నందున అధికారులు ఆయా అక్రమ మైనింగ్ జరుగుతున్న కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ మైనింగ్ ఎక్కడ జరిగినా, అధికారులు విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో మైనింగ్ వ్యవహారాలపై కొన్ని రాజకీయ పక్షాలు సోషల్ మీడియాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో జరుగుతుందనే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ నాయకులపై దుష్ప్రచారానికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి ఆదరణ పొందుతున్నందునే ఓర్వలేక తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకలకు అక్రమ మైనింగ్ సంబందాలు ఉంటే తగిన ఆధారాలతో నిరూపించాలన్నారు. నిరాధార ఆరోపణలు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## నగులూరి అశోక్ సుజాత సేవలు అభినందనీయం- వంగపల్లి అంజయ్య స్వామి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్, ఉప్పల్ లోని ప్రముఖ దేవాలయం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతినెల లోక కళ్యాణార్థం ఏకాదశి రోజున శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్విరామంగా నిర్వహిస్తున్నారు, అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని సత్యనారాయణ వ్రత కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆలయ కమిటీ నిర్వాహకులు వంగపల్లి అంజయ్య స్వామికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నగులూరు అశోక్ సుజాత సేవలు అభినందనీయమని, ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తూ,భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేస్తూ, ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా కృషి చేస్తున్న వారి సేవలు అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాసమూర్తి, సత్యనారాయణ సంధ్యారాణి, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీ ఉప్పల రాజు స్వాతి, నగులూరి అశోక్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల అభివృద్ధికి తోడ్పాటు పడేది అంగన్వాడీలే

## మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, షాద్నగర్ :** చిన్నపిల్లల అభివృద్ధికి ముందడుగు వేసేది అంగన్వాడి టీచర్లే అని కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ రేవతి ఆధ్వర్యంలో నేడు మక్తగూడ గ్రామంలో 'స్కూల్ డే' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీలు చేసే కార్యకలాపాలు పిల్లలు మరియు వారి తల్లిదండ్రుల సమక్షంలో చిన్నపిల్లలతో ప్రత్యేకంగా చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొకుల శ్రీరాములు మాట్లాడుతూ.. మంచి అలవాట్లను మరియు సృజనాత్మకమైన అంశాలను పిల్లలకు బోధిస్తూ ఆటలు మరియు పాటలు కథలు లాంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం పిల్లలకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యెల్గని రాములు గౌడ్ గ్రామపంచాయతీ సెక్రటరీ రవళి వార్డు సభ్యులు బీటెక్ రాందాస్ చందర్ నాయక్ కృష్ణ రజిత బోకులరాజు లావణ్య యశోద ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సత్యంసార్ డి.శ్రీను ఆశావర్కర్ జయమ్మ మరియు అంగన్వాడీ టీచర్లు రెజినా శ్రీదేవి నాట్కో సూపర్వైజర్ జ్యోతి నాట్కో టీచర్ అరుణ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# రఘునాధపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వాదశ పుష్కర బ్రహ్మోత్సవాలు

## ఆహ్వాన శుభ పత్రికను ఆలయ కమిటీకి అందజేసిన అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో జేష్ఠ మాసంలో అత్యంత వైభవంగా నిర్వహించబోయే శ్రీ స్వామివారి ద్వాదశ పుష్కర బ్రహ్మోత్సవాల శుభ ఆహ్వాన పత్రికను శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు శ్రీ స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి మాట్లాడుతూ జూన్ 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించబోయే స్వామివారి ద్వాదశ పుష్కర బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహంకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేష్, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, కటకం సంతోష్, ఉప్పల రమేష్, బింగి శివరాజ్, చింతపండు శ్రీధర్, బెజగం ఆత్మలింగం, చేన్న బాల సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో నగర సంకీర్తన పాల్గొన్న జై శ్రీమన్నారాయణ భక్త బృందం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సోమవారం రాజపేట మండలంలో నగర సంకీర్తన ప్రత్యేక పూజలు జరిగాయి. రాజపేట మండలంలోని రాజపేట, రఘునాథపురం, చల్లూరు, కల్వపల్లి, రేణికుంట గ్రామాల్లో ఏకాదశి పూజలు జరిగాయి. ఉదయం సాంప్రదాయ దుస్తులతో హరే రామ నామ జపంతో నగర సంకీర్తన చేశారు. మర్కుకుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా పలు ఆలయాలను దర్శించుకుంటూ సంకీర్తన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేయగా, భావానంద అష్టకం సామూహికంగా చేశారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెంట రజిత, పుష్పలత, బోగ లత, చామకూర రజిత, నాల్ల పద్మ , నాల్ల శేఖర్, గౌటే



బాలరాజు, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. త్రి శత సార్ధ హరే రామ నామ జప యజ్ఞంలో భాగస్వాములయ్యారు.

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

# మహిళల అభ్యున్నతే బీజేపీ లక్ష్యం : మెదక్ ఎంపీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, సిద్ధిపేట జిల్లా :** మహిళల అభ్యున్నతే బీజేపీ లక్ష్యం అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో నారీ శక్తి వందన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...బీజేపీలో మహిళలకు ప్రాధాన్యం లేదని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము, ఢిల్లీకి సీఎంగా రేఖా గుప్త, కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ అవకాశం ఇచ్చింది భారతీయ జనతా పార్టీ అన్నారు. యూపీఏ చైర్ పర్సన్ గా సోనియాగాంధీ ఉన్న సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయలేదని గుర్తు చేశారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందన్నారు. హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి మాట్లాడుతూ...వికసిత్ భారత్ నేటి విద్యార్థినీలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, అంబటి బాలేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకన్న, విభీషన్ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించడంతో పాటు, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే కేంద్రంలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. దళారులు రైతులను మోసం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

# మహేష్ భగవత్ కి ఘన స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** భువనగిరి పట్టణంలో "ఆరైవ్ ఆలైవ్" నినాదంతో రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ కి ఘన స్వాగతం పలికిన భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అనంతరం వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

# బరంపేట సర్వే నెంబర్ 166/1లో 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా నుంచి స్వాధీనం చేసుకోవాలి: ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో మెద్చల్-మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ బౌరంపేట్ గ్రామం, గండిమైసమ్మ--దుండిగల్ మండల పరిధిలోని సర్వే నం. 166/9 చూపిస్తూ, దాదాపు 100 కోట్ల విలువ కలిగిన సర్వే నెంబర్ 166/1లో ఆక్రమించుకొని తప్పుడు ఉత్తర్వులతో దక్కించుకోవడానికి ప్రయత్నం పై అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత కలెక్టర్ ప్రోసీడింగ్స్ నం. ఎ1/899/2024, తేదీ 17-01-2026 ద్వారా ఎక్స్ సర్వీస్ మెన్ నరసింహారావు భూమిని రత్న ప్రభావాలకు అమ్మడం వారి నుంచి జీవన్ రెడ్డి కొనుగోలు చేసిన పట్టాకి ప్రభుత్వ భూమి లేకపోవడంతో సర్వే నెంబర్ 166/1 విలువైన ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని భూమి ఆక్రమించుకొని అక్రమ సక్రమం చేసుకోవడానికి ఉత్తర్వులు చట్టబద్ధంగా విరుద్ధం అని సంబంధిత చట్టాల ప్రకారం నోటీసులు ఇవ్వకుండా, సర్వే నిర్వహించడం, తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం, 1923 నిబంధనలను ఉల్లంఘించడం జరిగిందని,అలాగే, సర్వే నం. 166/9 లో 4.38 ఎకరాల భూమి అసలు ఎక్స్-సర్వీస్ మెన్‌కు పట్ట కేటాయించడం భూమి లేకపోవడం, కానీ మూడుసార్లు ఎన్వోసీ లేకుండా ఎక్స్ సర్వీస్ మెన్ పట్టా అమ్మకం చేయడం ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ లాండ్స్ ( ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ఫర్స్) చట్టం, 1977 ప్రకారం చెల్లవని తక్షణమే ఎక్స్ సర్వీస్ మెన్ పట్టా రద్దు చేయాలని, ఇంకా సమీప ప్రభుత్వ భూమిని సర్వే నం. 166/1గా చూపిస్తూ అక్రమంగా ఆక్రమణ చేసి బరంపేట నుండి ఔటర్ రింగ్ రోడ్డు కత్వ చెరువు నానుకొని దాదాపు 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి2024 కబ్జా చేసుకొని దానినే 166/9/2 సక్రమం చేసుకోవడానికి కలెక్టర్ తో ఉత్తర్వులు ఇప్పించుకోవడం చట్టం విరుద్ధం, ఆక్రమణ మరియు ఫెన్సింగ్, వాటిని వెంటనే తొలగించి, ఈ భూమిని ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేయడం. ఎక్స్ సర్వీస్ మెన్ కి భూమి కేటాయించడానికి ప్రామాణికమైన, 307, రెవెన్యూ (అసైన్‌మెంట్) శాఖ, తేదీ 06-06-2013 , సెక్షన్ 8 ప్రకారం ప్రభుత్వ భూముల కేటాయింపు రాష్ట్ర ప్రభుత్వ (క్యాబినెట్ ఆమోదం) పరిధిలోనే ఉంటుందని, జిల్లా స్థాయి అధికారులకు స్వతంత్ర అధికారం లేదని ఫిర్యాదులో ప్రస్తావించబడింది. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న ఈ భూమి అధిక ప్రజా విలువ కలిగినదిగా అక్రమంగా ప్రభుత్వ భూమి ఎక్స్ సర్వీస్మెన్ పట్టతో ఆక్రమణ మరియు అక్రమ నిర్మాణాలు మరియు కలెక్టర్ తప్పుడు ప్రొసీడింగ్సై రద్దు చేయడమే కాకుండా దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

**ముఖ్యమైన డిమాండ్స్.**

సంబంధిత ప్రొసీడింగ్స్‌పై సమగ్ర విచారణ చట్టవిరుద్ధమైన భూ ఉపవిభజనలను రద్దు చేయాలని, అసైన్డ్ భూముల అక్రమ బదిలీలను రద్దు చేసి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవడం, ప్రభుత్వ భూములపై జరిగిన ఆక్రమణలను గుర్తించి తొలగించడం, ప్రభుత్వ భూములను సంరక్షించడం ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని, బౌరంపేట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల స్థాపన కోసం తగిన ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు, తక్షణమే ప్రభుత్వ భూమి రక్షించడానికి కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న జీవన్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని లేనియెడల గురువారం/ శుక్రవారం పెద్ద ఎత్తున ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రభుత్వ స్థలం కోసం ధర్నా చేస్తామని హెచ్చరించారు. వాసవి కన్స్ట్రక్షన్ లో కోమటికుంట చెరువు ఎఫ్ టి ఎల్/ఆఫర్ జోన్ 8 ,9 బ్లాక్లో రెవెన్యూ ఇరిగేషన్ రివైజ్డ్ ఎన్వోసీ లేకుండా, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మాణం కొనసాగించడం పై అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడమే కాకుండా చెరువు ఫ్ టీ ఎల్ ఆక్రమించుకున్న వరికి బదులాయింపు చేస్తామని పేపర్ లోనే చూపించారు కానీ ఏమి చేయకుండా నిర్మాణం కొనసాగిస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువులు రక్షించడానికి తక్షణమే నిర్మాణ పనులు ఆపివేయాలని కోరారు. కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, ఎల్ల స్వామి, కృష్ణారెడ్డి, బరంపేట వాసులు పాల్గొన్నారు.

# సాహసానికి సాక్ష్యమైన జర్నలిస్టు సృజన్ ను పరామర్శించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**

సమాజంలో జరుగుతున్న ఘటనలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న డోర్నకల్ నియోజకవర్గ నికి చెందిన ప్రముఖ పత్రిక రిపోర్టర్ సృజన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటం జర్నలిస్టు వర్గాల్లో ఆందోళన కలిగించింది. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సృజన్‌ను సోమవారం డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ స్వయంగా పరామర్శించారు. సృజన్ ఆరోగ్య పరిస్థితిని వివరంగా తెలుసుకున్న డాక్టర్ వివేక్, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ తన వృత్తిలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్థిక సహాయం అందజేస్తూ, అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవినీతి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఫీల్డ్‌లో తిరుగుతూ వార్తల కోసం కష్టపడే జర్నలిస్టులు ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొంటున్నప్పటికీ, వారికి తగిన భద్రతా చర్యలు లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ప్రమాదాల సమయంలో జర్నలిస్టులు మాత్రమే కాకుండా వారి కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మీడియా సంస్థలు కలసి జర్నలిస్టులకు సమగ్ర భద్రతా విధానాలు, ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయడం, వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వడం సమాజ బాధ్యతగా భావించాలన్నారు. జర్నలిస్టులు భద్రంగా పనిచేసే వాతావరణం ఏర్పడితేనే ప్రజలకు నిజమైన సమాచారం అందుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాశ్, శివ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో "ఆరైవ్ ఆలైవ్"

# నినాదంతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

### యువత రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహనతో ఉండాలి
### ఎంపీ చామల, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అడిషనల్ డిజిపి మహేష్ భగవత్





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భువనగిరి పట్టణం 35వ వార్డు ఆర్బి నగర్‌లోని వినాయకుని మండపం, అంజిరెడ్డి కార్ఖానా వద్ద ఆరైవ్ ఆలైవ్ నినాదంతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (జేసీ)భాస్కర్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, డిఎస్పీ రవీందర్ యాదవ్, పట్టణ సీఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ "ఆరైవ్ ఆలైవ్" నినాదాన్ని ఆచరించి క్షేమంగా గమ్యం చేరాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యువత రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహనతో ఉండాలని, ప్రాణాలు విలువైనవని గుర్తించాలని కోరారు. భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ "రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలందరూ భద్రత నియమాలు పాటించి, ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని మరియు ప్రాణాలను కాపాడుకోవాలని, మన భద్రత మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా రోడ్డు భద్రత,, ట్రాఫిక్ నియమాలు పాటియాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఒ డిఇ కొండలరావు, పిసిసి డెలిగేట్ తంగల్పల్లి రవికుమార్, రాష్ట్ర పిసిసి కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ , కౌన్సిలర్లు అనిల్, తోట కూర వెంకటేష్ యాదవ్, గుర్రాల శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కల ఆదినారాయణ, సుర్వి వేణు గౌడ్, నజీర్ భాయ్ కూర శివ కుమార్ పాండు యాదవ్ కటిక శ్రీను, కుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్ వినయ్ మైనార్టీ నాయకులు అత్తర్, రఫీన్ ఇతర నాయకులు మరియు మున్సిపల్ అధికారులు, వార్డ్ ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.



# ఇరాన్ యుద్ధం వేళ భారత్-అమెరికా భారీ డీల్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13 :** ఇరాన్-అమెరికా దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ.. రక్షణ రంగంలో భారత్, అమెరికా దేశాలు చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. పశ్చిమ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల చమురు, సహజ వాయువు సంక్షోభం తలెత్తే అవకాశం ఉన్నప్పటికీ.. భారత్ మాత్రం తన రక్షణ సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేసింది. అమెరికన్ కంపెనీ 'జి.ఈ ఏరోస్పేస్', భారత ప్రభుత్వ రంగ సంస్థ 'హెచ్.ఏ.ఎల్' మధ్య కుదిరిన ఈ ఒప్పందం భారత వైమానిక దళానికి సరికొత్త శక్తిని ఇవ్వనుంది.ఈ భారీ డీల్ ప్రకారం.. భారత వైమానిక దళానికి చెందిన 'తేజస్'యుద్ధ విమానాల ఇంజిన్ల మరమ్మత్తు కోసం భారత్‌లోనే ఓ ప్రత్యేక డిపో సదుపాయాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీనితో పాటు ఎఫ్404-ఐఎన్20 జెట్ ఇంజిన్ల సహ-ఉత్పత్తిపై సాంకేతిక చర్చలు కూడా విజయవంతమయ్యాయి. ఈ ఒప్పందంలో భాగంగా భారీ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్‌కు బదిలీ చేయనున్నారు. ఈ శక్తివంతమైన ఇంజిన్లు భవిష్యత్తులో రాబోయే తేజస్ ఎం.కె2, ఎ.ఎమ్.సి.ఎ వంటి స్టీల్త్ ఫైటర్ విమానాలకు కీలకంగా మారనున్నాయి.ఈ ఒప్పందం వల్ల ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతుల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ ఇంజిన్ డిపో నిర్వహణ, కార్యకలాపాలు, యాజమాన్యం పూర్తిగా భారత వైమానిక దళం వద్దే ఉంటుంది. అదే సమయంలో జి.ఇ ఏరోస్పేస్ సంస్థ సాంకేతిక నైపుణ్యం, శిక్షణ, అవసరమైన విడిభాగాలను ఎప్పటికప్పుడు సరఫరా చేస్తుంది. ఇది భారత వైమానిక దళం యుద్ధ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా' విధానానికి పెద్దపీట వేస్తుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.గత 40 ఏళ్లుగా భారత విమానయాన రంగంలో జీ.ఇ ఏరోస్పేస్ భాగస్వామిగా ఉంది. ఇప్పటికే భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్ విమానవాహక నౌక, పి-81 నిఘా విమానాలు, అపాటీ హెలికాప్టర్లలో ఈ సంస్థ తయారు చేసిన ఇంజిన్లనే వాడుతున్నారు. ప్రస్తుత తాజా ఒప్పందం వల్ల తేజస్ విమానాల లభ్యత మరింత పెరుగుతుందని.. తద్వారా భారత్ తన గగనతల భద్రతను మరింత పకడ్బందీగా నిర్వహించుకోవచ్చని జి.ఈ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.



# అండగా నిలిచిన భారత్ కు థ్యాంక్స్: ఇరాన్ సంచలన ప్రకటన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13:** ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం మరోసారి వేడెక్కింది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇటు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సైన్యం ఒకరిపై ఒకరు సంచలన వార్నింగ్ చేసుకుంటున్నారు. వ్యూహాత్మకంగా ప్రధానం అయిన హోర్ముజ్ జలసంధి చుట్టూనే ఇప్పుడు ఇరాన్- అమెరికా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇక హోర్ముజ్ జలసంధిని పూర్తిగా దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటన చేసిన నేపథ్యంలో భారత్ కు చెందిన దాదాపు 15 నౌకలు సైతం హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకుపోయాయి. దాంతో భారత్ లో ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు మొదలయ్యాయి.ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ పై ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇల్లాహీ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధ సమయంలో తమకు భారత ప్రభుత్వం, ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని అన్నారు. ఇరాన్ పై ఇజ్రాయెల్- అమెరికా సంయుక్తంగా చేపట్టిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఖమేనీతోపాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా ఒకేసారి హతం అయ్యారు. అయితే ఖమేనీ మృతి చెంది 40 రోజులు పూర్తయిన సందర్భంగా దేశ రాజధాని దిల్లీలో సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన భారత్ లోని ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇల్లాహీ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు.

**నేను భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.**

వాళ్లు మాకు అండగా నిలిచారు. మా సుప్రీం నాయకుడు మృతి చెందడంతో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంతోమంది ప్రభుత్వ అధికారులు, అన్ని పార్టీల నుంచి నాయకులు పాల్గొన్నారు. మేము మీ అందరికీ రుణపడి ఉన్నాము" అని అబ్దుల్ మజీద్ హకీమ్ ఇల్లాహీ పేర్కొన్నారు. దిల్లీలోని ఇండియన్ కల్చరల్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇల్లాహీ మాట్లాడుతూ.. తమ నాయకుడు మానవత్వం, న్యాయం కోసం పోరాటం చేసి మృతి చెందారని అన్నారు. ఇది కేవలం సంతాప సభ మాత్రమే కాదని.. తమకు అండగా నిలిచిన భారత ప్రభుత్వం, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం అని పేర్కొన్నారు.ఇక ఇరాన్ పై ఇజ్రాయెల్- అమెరికా బలగాలు సంయుక్తంగా చేపట్టిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ 86 ఏళ్ల అయతొల్లా అలీ ఖమేనీ మృతి చెందారు. ఆయన్ను అమెరికా- ఇజ్రాయెల్ బలగాలు ఫిబ్రవరి 28న హతమార్చాయి. దాంతో అతని కుమారుడు మోజ్తాబా ఖమేనీ ప్రస్తుతం ఇరాన్ సుప్రీం లీడర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



## రాజపేట మండలంలో విస్తృతంగా

# పర్యటించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రాజపేట మండలంలోని చల్లూరు, బేగంపేట, రాజపేట, సోమారం, కాల్వపల్లి గ్రామంలో, బసంతపురం, నేమిలే, పారుపల్లి, నర్సపురం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆయన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరియు ఇతర ప్రజా వినియోగ కట్టడాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.? అర్హులైన నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు భరోసా ఇస్తూ, పారదర్శకంగా ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా, సాగు చేసిన పంటను అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండటానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు.?ప్రభుత్వ మద్దతు ధరతో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడం మరియు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించడమే ఈ పర్యటన యొక్క ప్రధాన ఉద్దేశ్యం. స్థానిక నాయకులు, అధికారులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చల్లూరు అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి : బీఆర్ఎస్ నేతల డిమాండ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గుట్టల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ దందాపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాజపేట మండలంలోని చల్లూరు గుట్టల్లో 322 సర్వే నెంబర్లలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండానే పకృతి సంపదని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేయింబవళ్లు అక్రమ బ్లాస్టింగ్ పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న చప్పుళ్ళకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గుప్పు గుప్పుమని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ దందా వెనక ఇంత పెద్దోళ్ళు ఉన్న విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో కూడా చల్లూరు మల్లవాని చెరువులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని, ఈ విషయంపై పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జలసాధన సమితి కన్వీనర్ జస్వంత్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, మాజీ సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి, ఎమ్మా భాస్కర్, గోపగాని యాదగిరి గౌడ్,జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్, వేణు, సతీష్, రాజిరెడ్డి, అశోక్ రెడ్డి, భరత్, ప్రశాంత్, నర్సిరెడ్డి, పంబ కర్ణాకర్ పాల్గొన్నారు.



# ఏకాదశి సందర్భంగా హరేరామ నామంతో నగర సంకీర్తన

### భగవత్సేవాసమాజం రేణికుంట ఏకాదశి నగర సంకీర్తన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మర్కుక్ శ్రీ పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రేణికుంట గ్రామంలోని మహిమాన్వితమైన శ్రీ భవానీ శంకరస్వామి శివాలయం నుండి ఏకాదశి హరే రామ హరే కృష్ణ నామ నగర సంకీర్తన శ్రీ పరాభావ నామ సంవత్సర చైత్ర బహుళ ఏకాదశి సోమవారం ఉదయం 5:30 నుండి రేణికుంటలోని పురవీదుల గుండా హరే రామ హరే కృష్ణ కీర్తన చేస్తు నగర సంకీర్తన నిర్వహించటం జరిగింది. ఆలయ అర్చకులు శ్రీ రేగొండ పాండురంగం సోమవారం పురస్కరించుకుని శ్రీ భవానీ శంకరస్వామి వారికి పంచామృతాలతో రుద్ర నమక చమకాలతో అభిషేకం నిర్వహించి. అష్టోత్తర శత నామాలతో పూలు సమర్పించి నైవేద్యం నివేదన చేయటం జరిగింది. నగర సంకీర్తన తదనంతరం స్వామి వారికి మంగళ నీరాజనం సమర్పించి భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చెసారు. కార్యక్రమంలో శ్రీ భవానీ శంకర భక్త బృందం గ్రామస్తులు పాల్గొన్నారు

# జైతురామ్ తండాలో రోడ్డు భద్రత పై గ్రామసభ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జేతురం తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు రోడ్డు భద్రత గ్రామసభ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల రోడ్డుపై వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించి వెళ్లాలని గ్రామంలో ప్రజల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి నిమిషానికి ఒక ప్రాణం రోడ్డు మీద పోతుంది దానికి ముఖ్య కారణం అజాగ్రత్త కాబట్టి హెల్మెట్ తప్పకుండా ధరించి బయటికి వెళ్లాలి ఒక వ్యక్తి వెంట ఒక కుటుంబం మొత్తం ఆధారపడి ఉంటుంది ఏమన్నా జరుగుతే ఆ కుటుంబం మొత్తం నిర్వీర్యం అయిపోతుంది, కావున రోడ్డు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి మహిళలు తమ భర్తలు బయటకు వెళ్లే ముందు హెల్మెట్ తీసుకెళ్లే విధంగా జాగ్రత్తలు వహించాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన్ ఫౌండేషన్ గోశాలను సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మూగజీవులకు చేస్తున్న నిస్వార్థ సేవల పట్ల నిర్వాహకులకు ప్రశంసలు**



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : మూగజీవులైన గోవులకు చేస్తున్న నిస్వార్ధ సేవ పట్ల చల్లూరు ధ్యాన్ ఫౌండేషన్ గోశాల నిర్వాహకులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక అభినందనలు తెలిపి ప్రశంసించారు. సోమవారం గోశాలను ఆయన సందర్శించిన సందర్భంగా పూర్తి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మూగజీవులకు చేస్తున్న నిస్వార్థ సేవ పట్ల ఆనందం తో ఆప్యాయంగా నిర్వాహకులను పలకరించారు. గోశాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, నీటి సదుపాయం కల్పించాలని, విద్యుత్ సదుపాయం కల్పించాలని నిర్వాహకులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. దీంతో స్పందించిన బీర్ల ఐలయ్య తప్పకుండా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన ధ్యాన్ ఫౌండేషన్ గోశాల నిర్వాహకులు, బీర్ల ఐలయ్యను శాలువతో సత్కరించారు. సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య గౌడ్, ఉప సర్పంచ్ బొంత సుధాకర్ మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పుట్టగూడేం తండా గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత పై గ్రామసభ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని పుట్టగూడెం తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ రాంజీ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోడ్డు భద్రత అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల రోడ్డుపై వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించి వెళ్లాలని గ్రామంలో ప్రజల సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంజీ నాయక్ మాట్లాడుతూ దేశంలో టక్కర్ అయి ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు పోతున్నాయని, అందులో హెల్మెంట్ లేని ప్రమాదాలు 70శతం దానికి ముఖ్య కారణం హెల్మెట్ అజాగ్రత్త కాబట్టి హెల్మెట్ తప్పకుండా ధరించి బయటికి వెళ్లాలన్నారు. ఒక వ్యక్తి వెంట కుటుంబం మొత్తం ఆధారపడి ఉంటుందన్నారు. రోడ్డు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని చిన్న పిల్లలతో డ్రైవింగ్ చేయించడం నేరమని, మద్యం సేవించి లేదా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చాలా పెద్ద నేరమని, జాగ్రత్తలు వహించాలని అన్నారు, పాలకవర్గం తో రోడ్డు పై వచ్చే పోయే వాహనాలు ఆపితగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో ఉత్తమ ప్రతిభ

### ఫీల్డ్ అసిస్టెంట్లను సత్కరించిన జిల్లా కలెక్టర్ కె. హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా జిల్లాలో అత్యధికంగా కూలీల సమీకరణ చేపట్టి, లక్ష్య సాధనలో విశేష కృషి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ కె. హరిత ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సముదాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రతిభ కనబరిచిన ఫీల్డ్ అసిస్టెంట్లను శాలువాతో ఘనంగా సత్కరించి, వారికి జ్ఞాపికలను (నాగదును) బహుమతిగా అందజేశారు. కూలీల సంఖ్యను మరింత పెంచాలి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో కూలీల సమీకరణను ఇంకా ముమ్మరం చేయాలని ఆమె అన్నారు. ప్రస్తుతం సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, రాబోయే రోజుల్లో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి ఆర్ డి ఓ) బి. దత్తారావు రావు, తిర్యాణి ఎంపీడీఓ వి. మల్లేష్, ఏపీఓ లతో పాటు సంబంధిత మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### నారెడ్డి భాగ్యమ్మ రంగారెడ్డి,ల జ్ఞాపకార్థంగా వాటర్ ప్లాంట్ ను బహూకరించిన : కుమారుడు, కుమార్తె




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామ వాస్తవ్యులు అన్నా చెల్లెలు నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నారెడ్డి అనుష రెడ్డి, వారి తల్లిదండ్రులు నారెడ్డి భాగ్యమ్మ రంగారెడ్డి,ల జ్ఞాపకార్థంగా గ్రామంలో త్రాగునీటి కోసం ఇతర గ్రామాలకు వెళ్లి తీసుకొస్తున్నారని నేపథ్యంలో వారి మనసు చెల్లించి తాగినీటి సమస్యను పరిష్కరించేందుకు. వారి అమ్మ నాన్న జ్ఞాపకార్థంగా వాటర్ ప్లాంట్ బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు యువకులు, అన్నా చెల్లెలు నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నారెడ్డి అనూష లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల రాజయ్య, ఉప సర్పంచ్ పుప్పాల సిద్ధులు సెక్రటరీ స్వర్ణ వార్డ్ మెంబర్ వార్డ్ నెంబర్ ఇంజ కరుణాకర్, ఇండ్ల రజనీకాంత్, భీమనపల్లి కృష్ణకుమార్, ఇండ్ల అలివేలు, ఇంజ శ్యామల, ఇండ్ల గ్రామ పెద్దలు పురుషోత్తం, విష్ణుమూర్తి, బాల సిద్ధులు, యాదగిరి, సిద్ధులు, కృష్ణ, కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, కుమార్, బాల సాయిలు, టామ్, రాము, లైన్మెన్, స్కూల్ టీచర్, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

### సంగారెడ్డి నల్సాబ్‌గడ్డలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, సంగారెడ్డి ప్రతినిధి:** "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, సంగారెడ్డి పట్టణంలోని నల్సాబ్‌గడ్డలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన –- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ మరియు సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.




డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సురక్షిత ప్రయాణం ఎలా చేయాలో వివరించారు. రోడ్లపై పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యువత రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించి సమీప పోలీస్ స్టేషన్ లేదా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించడంతో పాటు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత, సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్ రాముునాయుడు, గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీలయ్య ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేపట్టారు. చల్లురు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం,చల్లూరు గోశాల సందర్శన, బేగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, రాజపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, కాల్వపల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం, మహిళా భవనం శంకుస్థాపన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పి.ఏ.సి.ఎస్. సెంటర్ పాయింట్ ప్రారంభించి యస్.సి. కమ్యూనిటీహాల్ శంకుస్థాపన చేశారు, బసంతపురం గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభశీ, మహిళ భవనం శంకుస్థాపన, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, సోమరం గ్రామంలో సీసీ రోడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా,నేమిల గ్రామంలో సీసీ రోడ్డు, ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభించారు పారుపల్లి గ్రామంలో మహిళా భవనం శంకుస్థాపన సీసీ రోడ్డు, ధాన్యం కొనుగోలు కెద్రంన్ని ప్రారంభించారు. నర్సాపురం గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభోత్సవం, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



ఆయా గ్రామాల సర్పంచులు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# దక్షిణ గోండ్వానా గోండు రాజు మొకాసి స్మారక జెండా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని ఆదివాసీ గ్రామమైన మేడిపల్లిలో దక్షిణ గోండ్వానా గోండు రాజు మోకాసి స్మారక జెండా పూజ నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన రాయ్ దర్బార్లో పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిపల్లి గ్రామానికి 154 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని, ఫారెస్ట్ శాఖ వారి ఆంక్షలతో కొన్ని ఇండ్ల నిర్మాణం ఇంకా మొదలు కాలేదని, సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సిర్పూర్(టి) నుండి మాలిని వరకు బీటీ రోడ్డు మరియు రెండు బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులను కేటాయించి అనుమతులు ఇచ్చేలా ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. రాయిదర్బార్ లో గిరిజనుల సమస్యలపై అధ్యయనం జరిగింది. గిరిజనుల స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ఐటిడిఏ లను బలోపేతం చేయాలని తద్వారా ఆదివాసులకు మెరుగైన సదుపాయాలు మరియు ఉద్యోగాలు కల్పించాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రహీముద్దీన్ , ఎంపీడీఓ సత్యనారాయణ, ఆదివాసి నాయకులు సిడామ్ అర్జు మాస్టర్, కూర్సెంగా మోతిరాం, సుర్పం మారు, సర్పంచ్లు వెడ్మా



భీమ్రావు, మానేపల్లి శ్రీనివాస్, సిడామ్ మాణిక్ రావు, చణకపురే లావణ్య, ఒడ్డేటి నాగమణి నానయ్య, దుర్గం ప్రశాంత్, సాయి, గణేష్, బాబు దండిగ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమ కేసులా... బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం రాజపేట మండల కేంద్రంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సాపురం మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి తోపాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ భాస్కర్ స్థానిక ఎమ్మెల్యే అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెట్టిన కేసులు కొత్తేమీ కావని ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఈ ప్రాంతానికి సాగు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన లేని ఎమ్మెల్యే పోలీసులను ఒత్తిడి చేసి బీఆర్ఎస్ నాయకుల పై కేసులు నమోదు చేయమని పురమాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులను కేసులు పెట్టి భయపెట్టే పనులు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. గెలిచిన రెండు నెలల నుండి రాజపేట ప్రాంతానికి సాగునీళ్లు అందిస్తామని పలికి ఇప్పటికే తట్టెడు మట్టిని తీసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నెల రోజులుగా తుంగతుర్తికి నీళ్లు వదులుతూ తెగిపోయిన కాల్వపల్లి వాగు డైవర్షన్ రోడ్డు ను పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నప్పటికీ స్పందించడం లేదని తిరుమలేష్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ గౌడ్, నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోగుల జస్వంత్, బొంగోని ఉప్పలయ్య గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని యాదగిరి



గౌడ్, దగ్గుల విష్ణు, జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్, తుంగ వేణు, పృధ్వీరాజ్, సతీష్, రాజిరెడ్డి భరత్, ప్రశాంత్, దుర్గయ్య, గణేష్, హరినాథ్, ఎల్లయ్య, బాలయ్య, అశోక్ రెడ్డి, శ్రీను, రాజు, వెంకట్, నవీన్, యాదగిరి, రాజిరెడ్డి, గణేష్, ఎల్లయ్య, బాలయ్య, వేణు, శ్రీను, రాజు వెంకట్, నవీన్, యాదగిరి సాయి నర్సిరెడ్డి, మహేందర్, గోపాల్ కనకయ్య, ఉప్పలయ్య తదితరులున్నారు.

## కోతుల సంతాన నియంత్రణ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి....

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : అనేక కష్టాలు నష్టాలకు కారణమవుతున్న కోతుల సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక సంతాన నియంత్రణ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున రాజపేట కు చెందిన సామాజికవేత్త మార్త జగదీశ్వర్ గుప్త సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. ప్రశంసతో కూడిన వినతి పత్రాన్ని ప్రత్యేకంగా లామినేషన్ చేసి ప్రజలు ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి బీర్ల ఐలయ్యకు మార్త జగదీశ్వర్ వినతిపత్రం అందించి విన్నవించుకున్నారు. ప్రజల మనిషిగా, సహృదయునిగా ప్రజాసేవకునిగా బీర్ల ఐలయ్య పేరు తెచ్చుకున్నాడని వినతి పత్రంలో ప్రశంసిస్తూ రోజురోజుకు పెరుగుతున్న కోతుల సంఖ్య బెడద ఇబ్బందుల శాశ్వత పరిష్కారం కోసం సంతాన నియంత్రణ ఆస్పత్రి ఏకైక మార్గమని ఆయన పత్రంలో పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో ఎన్నికల ముందు సర్పంచులు ఇచ్చిన ఏకైక హామీ అయిన కోతుల బెడద నివారణ చేపడతామని పరిష్కారం దొరకక నూతన పాలకవర్గం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సానుకళంగా స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపి త్వరలోనే కోతుల శాశ్వత నివారణకు చర్యలు చేపట్టాలని విన్నవించుకున్నారు. సామాజిక సమస్య పట్ల జగదీశ్వర్ స్పందిస్తున్న తీరును బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు. ఈ సందర్భంగా బీర్లను శాలువతో జగదీశ్వర్ సత్కరించారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.